# కర్నూలు | నంద్యాల

# వార్త

24 డిసెంబర్ , 2024 మంగళవారం పేజీలు 4


## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**



**నంద్యాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధిః**
ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ పి విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ప్రజల సమస్యలను క్షుణ్ణంగా విని మానవతా దృక్పదంతో సత్వరమే పరిష్కరించాలని అదేశించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు ప్రజలు సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కారం చూపాల న్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చిన విశ్లేషణాత్మక నివేదికలను ప్రతి అధికారి క్షుణ్ణంగా చదివి అందులోని లోపాలను సరిచేసు కొని ప్రజా సమస్యలు మరింత నాణ్యతతో పరిష్కరించాల న్నారు. ఉపాధి హామి పథకం కింద 20 లక్షల పనిదినాల లక్ష్యాన్ని అధిగమించాల్సి ఉందని ప్రతిరోజు 35 వేల పనిది నాల లక్ష్యాన్ని కేటాయించుకొని ఆ మేరకు పనులు చేపట్టాలని ఎంపీడిఓలను కలెక్టర్ అదేశించారు. పిజిఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని సమస్యలు పాణ్యం మండలం తోగర్చేడు గ్రామ నివాసి ముసలయ్య తనకున్న సర్వే నం.80లో 12.57 ఎకరాల పట్టాభూమి రీ సర్వేలో వక్ఫ్‌భూమిగా మార్చారని దయతో పట్టాభూమిగా మార్చి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. ఆళ్లగడ్డ వాస్తవ్యులు శ్రీనివాసరావు తాను మాజీ సైనికుడినని ఇంటి పన్ను మినహాయించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికి అమలుపరచడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంకా ఈ కార్య క్రమంలో 248 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్ని నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు కలెక్టర్ అదేశాలు జారీచేశారు.

## అభివృద్ధి.. అరోగ్యం.. సంక్షేమం.. అన్నింటిపైనా దృష్టి

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నింటిపైనా దృష్టి సారించారని, రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల అరోగ్యం, సంక్షేమంపైనా దృష్టి నిలిపారని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని సాయిబాబ పేటలో నివసిస్తున్న చిన్నిపోగు తేజేశ్వర్‌రెడ్డికి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బాధితుడి ఇంటికి వచ్చి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో సంక్షేమం పేరుతో అన్ని రంగాలను దెబ్బతీస్తూ అర్థిక లోటు సృష్టించారని, దీంతో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. అభివృద్ధి అనే మాటకు తావు లేకుండా చేశారన్నారు. గ్రామ పంచాయతీల నిధులు, ఉద్యోగుల నిధులతో పాటు అన్ని నిధులు పక్కదారి పట్టాయ న్నారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వి యోగం చేసుకోకపోగా రాష్ట్రాన్ని తిరోగమనం దిశలో పయ నించేలా చేశారన్నారు. అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన నారా చంద్రబాబునాయుడు తనకున్న అనుభవం తో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూనే సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. అర్థికంగా వెనకబడి చికిత్సలు చేయించుకోలేని వారికి ప్రత్యేకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్థిక సాయం కూడా చేస్తున్నారన్నారు. నాయకుడంటే ఎలా ఉండాలో సీఎం చంద్రబాబునాయుడు చేసి చూపిస్తున్నార న్నారు. కౌన్సిలర్ జాకీర్‌బాషా, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జాకీర్‌హుసేన్, ముర్తుజావలి, నాయకులు రవీంద్రారెడ్డి, రజనీకుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆలూరులో.. గ్రావెల్ మాఫియా..!

- తవ్వడానికి అనుమతి అవసరం లేదా..
- ప్రభుత్వం మారినా అక్రమ గ్రావెల్ దందా పై చర్యలేవి..!
- అధికారుల అండదండలతోనే మైనింగ్ డాన్ బరితెగింపు
- గ్రావెల్ తరలింపులో ఓ సర్పంచ్ బంధువు హస్తం
- చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ సిబ్బంది
- కవరేజికి వెళ్లిన రిపోర్టర్ పై సర్పంచ్ తమ్ముడు దాడికి యత్నం



ఆలూరు మండలం అగ్రహారం కొండల్లో గ్రావెల్ దొంగలు బరితెగిస్తున్నారు. ప్రభుత్వ భూమి అయినటువంటి సర్వే నంబర్ 915ఏ2లో 4.87ఎకరాల ప్రభుత్వ భూమిలో యథేచ్ఛగా గ్రావెల్ తోలుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇటు పంచాయతీ, మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అయితే అధికార పార్టీకి చెందిన సర్పంచ్ తమ్ముడు గ్రావెల్ అక్రమ రవాణాలో హస్తమున్నట్లు తెలుస్తుంది. ట్రాక్టర్ డ్రైవర్లతో ఒప్పందం కుదుర్చుకుని గ్రావెల్‌ను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ట్రాక్టర్ డ్రైవర్‌ను రెచ్చగొట్టి దాడికి ప్రయత్నిస్తున్నాడు. ఈయనకు గ్రావెల్ దందా జరుపుకోవడానికి సెలవు రోజుల్లోనే అడ్డు అదుపు లేకుండా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తూ వేల రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టిపట్టన్నట్లు చోద్యం చూడడం గమనార్హం.

**ఆలూరు రూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:**
ఆలూరు మండలంలోని అగ్రహారం గ్రామంలో రెవెన్యూ పరిధిలో సెలవు దినాల్లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రావెల్ క్వారీ నుండి ఈ అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఈ అక్రమ మైనింగ్ దందాను అధికారులు ఎవరు అడ్డుకోకపోవడంతో ఆ శాఖ అధికారులకు ఈయన ముడుపులు ముట్టచెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రావెల్ తోలుకోవడానికి మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా గ్రావెల్‌ను తరలిస్తున్నారని ప్రభాతవార్త రిపోర్టర్ అడగ్గా ప్రభాతవార్త రిపోర్టర్ పై దాడికి కూడా వెనుకాడలేదు.

**అధికారుల తీరు పై జర్నలిస్ట్ నాయకులు మండిపాటు :** కవరేజ్‌కు వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ పై దాడికి దిగడంతో జర్నలిస్ట్ సంఘం నాయకులు రెవెన్యూ సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు. ప్రతిసారి మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్లిన వెంటనే ఇక్కడ మైనింగ్‌కు పర్మిషన్ ఇచ్చారా అని రెవెనూ ్య సిబ్బందికి కాల్ చేయగా మాకు ఎలాంటి సంబంధంలేదు అది మైనింగ్‌శాఖ పరిధిలోకి వస్తుందని కుంటి సాకులు చెబుతూ సమాధానాన్ని దాట వేస్తున్నారు. ఈ దందా పై పలు పత్రికల్లో వార్తలు ప్రచురితం అయినప్పుడు మాత్రమే రెవెన్యూ అధికారులు కొని ్న రోజులపాటు అక్రమ గ్రావెల్ తరలింపు జరగకుండా చూస్తున్నారు. అయితే మళ్లీ కొన్ని రోజులు గడిచిన తరువాత యథాతథంగా అక్రమ గ్రావెల్ తరలింపు జరుగుతుండడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అక్రమ గ్రావెల్ తరలింపునకు అడుకట్ట వేయాలని అలాగే మీడియా ప్రతినిధుల పై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని జర్నలిస్ట్ సంఘాలు కోరుతున్నాయి.



## చట్టపరంగా.. న్యాయం

### ఏఎస్పి హుస్సేన్ పీరా

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 93 ఫిర్యాదులు**

**కర్నూలు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో అడిషనల్ ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు.



## చిన్నారులకు ఆధార్ అవస్థలు..!

- 24 గ్రామాలకు ఒకే డిజిటల్ అసిస్టెంట్
- ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు
- ఆధార్ లేకపోతే లబ్ధిదారుగా గుర్తించని పోషణ ట్రాకర్

**చిన్నారుల ఆధార్ ప్రక్రియ పిల్లల తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాయాల్సి వస్తుంది. చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నా క్యూలో నుంచి పక్కకు కదలలేని పరిస్థితి.**




**హాలహర్వి, డిశంబర్23, ప్రభాతవార్త;**
ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 0-5 యేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం పొందాలంటే ఆధార్ తప్పనిసరి. అయితే ఆధార్ నమోదుకు తగినన్ని కేంద్రాలు లేక ఆధార్ నమోదుకు తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి, ఆస్పరి, హొళగుంద, దేవనకొండ మండలాల్లో మండలానికి ఒక ఆధార్ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో ఆరు మండలాల్లో దాదాపు 3800 మంది చిన్నారులకు ఆధార్ నమోదు చేయాల్సి ఉంది. ఆధార్ నమోదు ప్రక్రియ ఈనెల 26వ తేదీ వరకు మాత్రమే నిర్వహిస్తారు. దీంతో చిన్నారుల ఆధార్ నమోదు కోసం తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. హాలహర్వి మండంలోని 24 గ్రామాలకు గానూ ఒక్క ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ మండలాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. మూడు రోజుల్లో ఇంతమంది చిన్నారుల ఆధార్ ప్రక్రియ ఎలా పూర్తి చేస్తారని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మండలానికి మూడు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి అవుతుందని తల్లిదండ్రులు అంటున్నారు.

**- ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు..?**
ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభమయ్యింది. అయితే మండలకేంద్రాలకు రావాలంటే దాదాపు 30 కి.మీ. రావాల్సి ఉంటుంది. ఆలూరు నియోజకవర్గంలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. ఆటోలో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రయాణంలోప్రపమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో ఉండే గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు ప్రక్రియ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



## 27న పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ధర్నా..

**- వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, కంగాటి శ్రీదేవమ్మ**



**కర్నూలు విద్య, డిసెంబర్ 23, ప్రభాతవార్తః**
పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని ఈనెల 27న వైఎస్సార్‌సీపీ పెద్దఎత్తున ధర్నా చేయడం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మతో పాటు పలువురు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కరెంటు బిల్లులు పెంచేది లేదని ప్రతి సభలోను నారా చంద్రబాబు నాయుడు చెప్పారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయకుండా ప్రజలపై నవంబర్ ఒకసారి, డిసెంబర్‌లో ఒకసారి కరెంటుచార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం వేశారన్నారు. కరెంటు బిల్లులు పెంచకుండా సోలార్ విండ్ పవర్ తీసుకుస్తామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు ధర్నాలు చేస్తే రైతుల మీద దాడులు పోలీసులు గుర్రాలతో తొక్కించిన విషయాన్ని మరిచిపోయారా అంటూ గుర్తుచేశారు. అందుకే విద్యుత్‌చార్జీల పెంపుపై ప్రభుత్వ విధానాలను నిరసిస్తు ఈనెల 27న పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ధర్నా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అహ్మద్ అలీఖాన్ తేర్నెకల్ సురేందర్‌రెడ్డి, గడ్డం రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను.. వెంటనే చూడాలి

**: రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కార శాతం పెంచాలి : జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, డిసెంబరు 23, ప్రభాతవార్త :**
పిజిఆర్ఎస్ లాగిన్లో వచ్చిన అర్జీలను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వెంటనే చూడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, ఎట్ టు వ్యూ ఉండకుండా చూడాలన్నారు. శాఖల వారీగా సర్వే శాఖలో 113, రెవెన్యూ లో 55, ఏపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లో 16, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో 2, కార్మిక శాఖలో 2, సివిల్ సప్లైస్, కొఆపరేటివ్ అండ్ కొఆపరేటివ్ సొసైటీస్, బిసి, మైనారిటీ, ట్రైబల్ సంక్షేమం శాఖలో ఒక అర్జీ చొప్పున లాగిన్ లో చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఎట్ టు వ్యూ అంశం మీద సిఎంఓ కార్యాలయం నుంచి సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి పరిష్కార శాతంలో పురోగతి సాధించాల న్నారు. ఆదోనిలో 2, కర్నూలులో 54, పత్తికొండలో 11 మాత్రమే పరిష్కరించారని, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వాటిలో చేయగలిగేవి వెంటనే చేయాలని, పరిష్కారానికి సమయం పట్టే అర్జీలను ప్రణాళిక తయారు చేసి వాటిని త్వరితగతిన పరిష్కారం చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే సుమారు 5వేల అర్జీల వరకు వచ్చాయని అన్నింటినీ ఒకేసారి చేయడం వల్ల అర్జీల పరిష్కారంలో నాణ్యత లోపించే అవకాశం ఉంటుందని, అలాకాకుండా చిన్న చిన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్ లో అర్జీదారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల కోసం కూర్చోవడానికి కుర్చీలు, త్రాగడానికి త్రాగు నీరు ఏర్పాటు చేశారు.. అదే విధంగా అర్జీదారులు తీసుకొచ్చే అర్జీలను సరైన ఆప్షన్ లో నమోదు చేయడానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్సిసి, తహసీల్దార్ రామాంజనమ్మ ను నియమించారు.. తద్వారా కంప్యూటర్ ఆపరేటర్లకు అర్జీలను నమోదు చేయడంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకున్నారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లింగం బోర్డు గ్రామంలో పెదరాయుడు తీర్పు..!

**గ్రామ పెద్దలు చెప్పిందే వేదం, పెదరాయుడు తీర్పు, వీరు శాసనాలను, చట్టాలను పరిగణలోనికి తీసుకోరు. వారు చెప్పిందే శాసనం, వారు చేసేది చట్టం. ఇప్పటికీ చిన్న కులాలపై హుకుమ్ జారీ చేస్తూ ఆధిపత్యం చలాయిస్తున్నారు. ఇది ఎక్కడో కాదు నంద్యాల జిల్లా అవుకు మండలం లింగం బోడు గ్రామం. ఈ విషయమై లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ గారికి మరియు ఎస్పీ గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది.**

**వివరాల్లోకి వెళితే ..**



**నంద్యాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధిః**
లింగం బోడు గ్రామంలో చాకలి నాగమద్దిలేటి, పెద్ద సుబ్బయ్య, మధు, చిన్న సుబ్బయ్య వీరు నలుగురు తమ తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసు కుంటూ, కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే వీరికి వారి ముత్తాతల కాలం నుంచి 50 సర్వే నెంబరు లో 7:34 సెంట్లు మరియు సర్వే నెంబరు 12,14 సర్వే నెంబర్లలో 12 ఎకరాలు భూమిని కలిగి ఉన్నారు. ఏడెకరాల 34 సెంట్లు 1908 సంవత్సరం కంటే పూర్వం ఇనామ భూమిగా వాళ్ల తాత ముత్తాతల పేర్ల మీద ఉండేవి. వంశపరంగా నేడు ఈ నలుగురు ఆ భూమిని సాగు చేస్తున్నారు. అయితే గ్రామస్తులు మాత్రం ఈ భూమి చెన్నకేశవ స్వామి మాన్యం అని దౌర్జన్యంగా ఆ పొలాన్ని కబ్జా చేసేందుకు ఆ గ్రామ పెద్దలు పన్నాగం పన్నార్. ఆ భూమిని సాగు చేయ కుండా అనేక ఇబ్బందులు గురిచేస్తూ వారిని మానస కంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయమై ఉన్నతాధికారులను గతంలో 2021 సంవత్సరంలో ఆశ్రయించగా, వారు రెవిన్యూ రికార్డులన్నీ పరిశీలించి భూమి లబ్ధిదారులదే అని అధికారులు తేల్చి చెప్పారు. అయినప్పటికీ గ్రామ పెద్దలు అధికారులు మాటలు లెక్క చేయక పొలం సాగు చేయనీకుండా అడ్డుకున్నారు. ఈ విషయమై హైకోర్టును మరియు లోకల్ కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం వారు కూడా అన్ని రికార్డులను పరి శీలించి పొలం లబ్ధిదారులదే అని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగినది. పొలం సాగు చేసుకోవచ్చని న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ కాపీని ఇవ్వడం జరిగినది. అయినప్పటికీ..

• వివరాలు 2లో

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.56 కోట్లు

**మంత్రాలయం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో డిసెంబర్ నెలకు గాను రూ.3,56,04,597 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి సోమవారం విలేకరులకు తెలిపారు.25 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 64.100 గ్రాములు,వెండి 1900 గ్రాములు భక్తులు కానుకలరూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



## లింగం బోర్డు గ్రామంలో పెదరాయుడు తీర్పు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామ పెద్దలు మాత్రం పొలం సాగు చేయనీయకుండా దౌర్జన్యంగా లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేసి ఆపుతున్నారు. ఇది ఇలాగ ఉండగా లబ్ధిదారుల మరో భూమి ఈ సంవత్సరం 12 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు, అయితే ఆ పంటను కోత కోయనీకుండా, కోత మిషన్లు రానివ్వకుండా లబ్ధిదారుల మీద గ్రామ పెద్దలు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎస్ఐ గారు స్వయంగా రంగంలోకి దిగి తమ సిబ్బందితో తానే స్వయంగా కోత మిషన్లకు ఫోన్ చేసి పొలంలోకి వరి కోత కోయడానికి వచ్చిన పది నిమిషాలకి గ్రామ పెద్దలు కోత కోయనీయకుండా పోలీసుల సిబ్బంది ఉండంగనే మిషను వరి కోత పోయిన కుండా గ్రామ పెద్దలు అందరూ అడ్డుకున్నారు అడ్డుకున్నారు. ఇప్పటికీ ప్రజా స్వామ్యం ఉన్నట్టా లేనట్లా! అన్నట్లుగా పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పంటను సాగు చేసిన పంట నేల పాలై తీవ్ర నష్టం వాటిల్లిందని మాకు న్యాయం చేయాలంటూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ గారిని, ఎస్పీ గారిని కలిసి వినతిపత్రం అందించడం జరిగినది. కాబట్టి క్షేత్రస్థాయికి ఉన్నతాధికారులు దిగివచ్చి క్షేత్రస్థాయిలో ఆ గ్రామంలో ఏమి జరుగుతుందో పరిశీలించి తగిన న్యాయం చేయాలని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ జిల్లా ఉన్నత అధికారులు న్యాయం చేయకపోతే ఆత్మహత్య శరణమని తమ గోడును మీడియా ద్వారా ఉన్నతాధికారులను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలవ కొండ మద్దిలేటి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనగర్ రాము, జిల్లా నాయకులు అంజి, రమేషు, మండల నాయకులు శివ నాగయ్య, వెంకట రాముడు, సుబ్బరాయుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్టు ఆఫిసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కే.శ్రీనివాసులు



**ఆత్మకూరు, డిసెంబర్23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్టు ఆఫిసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కే.శ్రీనివాసులు ఎన్నికైయ్యారు. రాష్ట్ర కమిటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్టు ఆఫిసర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటిలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్టు ఆఫిసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కే.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు కే.సాయి భుషన్ యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రటరి బి.లెనిన్‌కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ఆర్.వినోద్ కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరి కే.సంధ్యరాణి, రాష్ట్ర ట్రెజరర్ కేవి.సుబ్బయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఫారెస్టు ఆఫిసర్స్ అసోసియేషన్ తరపున అటవీశాఖ అధికారుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్ర కమిటిలో అవకాశం కల్పించిన జూనియర్ ఆఫిసర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బనగానపల్లెలో ఘనంగా గంధం ఉరుసు వేడుకలు

**– హజరత్ మీర్ హాసం వలి దే హాలి వాలే సాహెబ్ దర్గాలో ఫాతేహాలు సమర్పించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ సమీపంలో గల హజరత్ సయ్యద్ సిద్దిఖ్ జలాల్ రహమతుల్లా అలైహి, హజరత్ సయ్యద్ బరీయుద్దీన్ షా ఖాద్రి రహంతుల్లా అలైహి, హజరత్ సయ్యద్ అమీర్ హాసం వలి, దే హాలి వాలే సాహెబ్ దర్గాలో గంధం, ఉరుసు వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ముస్లిం మత పెద్ద హజరత్ సయ్యద్ ఉసేని బాషా ఖాద్రి షుత్తారీ యమని సాహెబ్‌తో కలిసి దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా అన్ని మతాలను గౌరవిస్తూ, మతసామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని ఆయన అన్నారు. అలాగే దర్గాలో నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని తానే స్వయంగా వడ్డించారు. తదనంతరం దర్గా వద్ద ముస్లిం సోదరులు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తమక ఆర్థికపరంగా అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. అలాగే మంత్రి చేస్తున్న సహాయానికి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్, నియాజీ ఉసేన్, కార్పెంటర్ షబ్బీర్, అహమ్మద్ ఉసేన్, స్టోర్ ఖాసీం, పట్టణంలోని ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## 100లీటర్ల నాటుసారా స్వాధీనం

**అవుకు, డిసెంబర్23, ప్రభాతవార్త:**



నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆదేశాల మేరకు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వర్ధనాదేవి, ఎస్ఐ కమలాకర్, సిబ్బందితో కలిసి అవుకు మండలంలో విస్తృత దాడులు నిర్వహించారు. సదరు దాడుల్లో అవుకు మండలం కొండమనాయునిపల్లెకు చెందిన కోనేటి విజయ్, మేడసారి గణేష్‌ల నుండి సుమారు 100లీటర్ల నాటుసారాను, ఒక మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సదరు నాటుసారా కొనుగోలుదారుడైన కొలిమిగుండ్ల మండలం చింతలాయిపల్లెకు చెందిన ఆదిస్వామిని కూడా కేసులో ముద్దాయిగా చేర్చారు. సదరు దాడుల్లో 600లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశామని తెలిపారు. నాటుసారా కలిగి ఉండిన, అమ్మినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– గంజహళ్లిలో డెంగ్యూ కేసు నమోదు**

**గోనెగండ్ల డిసెబరు 23 ప్రభాతవార్త**

గోనెగండ్ల మండలంలో డెంగూ య వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. సోమవారం గంజహళ్లి గ్రామంలో డెంగూ య వ్యాధి సోకిందని ఈ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా అన్నారు. సోమవారం మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వైద్యశాఖ సిబ్బంది పర్యటించారు. గ్రామంలో మూడేళ్ల పిల్లాడికి డె ంగ్యూ వ్యాధి సోకినట్లు అధికారులు తెలిపారు. అధికారులు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు మురికి వాడలలో పర్యటించి, అక్కడి వారికి ఆరోగ్యసూత్రలను వివరించారు. నిలువ ఉన్న నీటిని పరిశీలించారు. వీదుల్లో ఉన్న మురుగునీటిని తొలిగించాలని ఆదేశాలు జారీ చేశారు. వైద్యశిభిరలను ఏర్పాటు చేశారు. రోగులకు జ్వరం, దగ్గు, జలుబు, ఇతర వ్యాధులు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. వారు మాట్లాడుతూ దోమలు పెరగడం ద్వార మలేరియా, డెంగూ య, చికెన్‌గూన్యా వ్యాధులు ప్రభలుతాయని ఆయన అన్నారు. గత 40 రోజులలో మండలంలోని హెచ్ కైరవాడి, చిన్నమరివీడు, వేముగోడు, కులుమాల, పెద్దమరివీడు, గంజహళ్లి గ్రామాలలో ఎనిమిది డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. నీరు నిలువ ఉన్న చోట అయిల్‌బాయిల్, ఎంఎల్ అయిల్ స్ప్రెయింగ్ చేయించారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేశారు. అలాగే వీధిలోని వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే వ్యాధి గ్రస్తులు ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించారు. గ్రామంలోని పలు వీదులలో మురురునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమలు నివారణ మందును పిచికారి చేశారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలని వైద్యసిబ్బంది గ్రామస్థులకు సూచించారు. ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు వెళ్లి లార్వా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హనుమంతు. ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఖాతాదారులక మెరుగైన సేవలు అందించడమే కెనరా బ్యాంకు లక్ష్యం

**– ఘనంగా కెనరాబ్యాంకు స్వర్ణోత్సవ వేడుకలు : డిఎం సురేష్‌కుమార్**



**వెలుగోడు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కెనరా బ్యాంకు లక్ష్యమని డివిజనల్ మేనేజర్ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం బ్యాంకు స్వర్ణోత్సవ వేడుకలను బ్రాంచ్ మేనేజర్ సూర్య దేవ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర ్భంగా బి ఎం, స్థానిక ఖాతాదారులు పెద్దలు రామలింగేశ్వర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, డా.ఎంఎస్ ఇమ్మానియేల్, శివశంకర్‌రెడ్డి ఖలీల్ ఇదాయత్ అలిఖాన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ వెలుగోడులో కెనరా బ్యాంకు 1974లో ప్రారంభించి నేటికి 50 సంవత ్సరాలు పూర్తిచేసుకొని స్వర్ణోత్సవాలకు రావడం జరిగిందన్నారు. వెలుగోడు బ్రాంచ్ స్టార్ బ్రాంచిగా అభివృద్ధి చెందడం కస్టమర్లు, బ్యాంకు సిబ్బంది ఘనతే అన్నారు. బ్యాంకులో ఖాతాదారులు పెరిగి ఉన్నందున బ్యాంకు ఎల్లప్పుడు రద్దీగా ఉంటుందన్నారు. బ్యాంకులో పొదుపు మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని లేకపోతే కనీసం ఆర్థికలావాదేవిల కోసం రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిఎంను కోరారు. అనంతరం బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ తమ బ్యాంకులో సంవత ్సరానికి రూ.163 కోట్ల లావాదేవిలు జరుగుతున్నాయన్నారు. అందులో రూ.126 కోట్లు రైతు రుణాలు, రూ.60 కోట్లు పొదుపు మహిళా రుణాలు, రూ.40 కోట్ల వ్యవసాయ రుణాలు, రూ.25 కోట్లు బంగారుపై రుణాలు, రూ.40 కోట్ల డిపాజిట్లు కలిగి ఉన్నాయన్నారు. అలాగే తమ బ్యాంకుకు ఏడాదికి రూ.4 నుండి రూ.5 కోట్ల లాభాల్లో ఉందన్నారు. ఖాతాదారులు రైతులు వ్యాపారస్థుల సలహా సూచనల మేరకు సేవలు అందిస్తున్నామన్నారు. డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారుల సలహాలు సూచనల మేరకు తమ సిబ్బంది సేవలు అందించేలా సూచనలు ఇస్తున్నామన్నారు. బ్రాంచిలో వెంటనే నగదు లావాదేవిలు జరుపుకోవడానికి రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని బ్రాంచి మేనేజరుకు అదేశించారు. బ్యాంకును ప్రస్తుతం ఉన్న స ్థలంలోనే కొనసాగేలా అంజుమన్ కమిటీ అభ్యర్థనను ఖాతాదారుల సూచనను తమపై అధికారులకు తెలియజేసి బా ్యంకును అంజుమన్ కమిటీ భవనంలో కొనసాగేలా కృషిచేస్తామన్నారు. అనంతరం లిటిల్ ఎంజెల్స్ పాఠశాల మరియు శిశు మందిర్ పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ ్బంది నూర్ అహమ్మద్, ప్రవళిక, సుభాషిణి, అసిఫ్‌బాష, ఉశేన్, మహమ్మద్ ఉశేన్, ఆచారి, కాశయ్య, నాగరాజు ఖాతాదారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**–హెల్పింగ్‌హ్యాండ్స్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ..**

**వెల్దుర్తి, డిసెంబర్23, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో సోమవారం జాతీయ రైతుదినోత్సవం ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, ధనలక్ష్మీ ఫెర్టిలైజర్స్ నిర్వాహకులు ఈశ్వరయ్యతో కలిసి 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించి రైతులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా హరిసింహా నాయుడు మాట్లాడుతూ రైతులందరికి జాతీయ రైతుదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతులేనిదే రాజ్యం లేదన్నారు. రైతన్న లేకపోతే మనమందరం మట్టి తిని బతకాల్సిందేనన్నారు. రైతే దేశానికి వెన్నముక అన్నారు. ప్రతి ఒక్కరు రైతు శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. రైతుకష్టాలను గమనించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రతి నెల రూ.5వేల ఫించన్‌ను మంజూరు చేయాలన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో రైతులు మహేష్, అంజి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు తూకం బిల్లుల తనిఖీ



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ టెండర్ హాల్ నందు తుకాల బరువు మరియు సేల్స్ బిల్లలను తనిఖీచేసిన కర్నూలు యార్డు కమిటీ సెక్రెటరీ ఆర్ జయలక్ష్మీ, ఈసందర ్భంగా ఆమె మాటా ్లడుతూ తుకాల బరువును, సేల్స్ బిల్లులను సరిచూసుకోవాల్సిందిగా ఎక్కడా పొం పాటుజరిగినా రైతులు నష్టపోతారని సూపర్‌వైజర్లు వీటిపై అనుక్షణం జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి అదేశించారు. ఈతనిఖీల్లో మార్కెట్‌యార్డు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యతతో ఆహారాన్ని అందించకపోతే ఉద్యమిస్తాం-ఏఐఎస్ఎఫ్

**– అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు...**

**– వంట ఏజెన్సీ వారిది ఇష్టారాజ్యం...అధికారుల పర్యవేక్షణ కరువు..**



**వెల్దుర్తి , డిసెంబర్23, ప్రభాతవార్త :**

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహారాన్ని నాణ్యతతో అందించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్, అంబేద్కర్ గురుకులం పాఠశాలల్లో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుర హైస్కూల్‌లో మధ్యాహ్నభోజనాన్ని తక్కు వగా చేయడంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నట్లు తాము గుర్తించామని వారు అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ గురుకులంలో నాణ్యత లేని వాటితో మధ్యాహ్న భోజనం చేయడంతో విద్యార్థినీలు ఆ ఆహారాని తినలేకపోతున్నట్లు సమాచారం ఉందన్నారు. వంట ఏజెన్సీ వారు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని, వారిపై అధికారుల పర్యవేక్షణ కరువయ్యిందన్నారు. పౌష్టికాహారం అందించి ఫుడ్ పాయిజన్ కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ , పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, సిపిఐ నాయకులు డి.రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధీర్‌నాయుడు, సురేంద్రయాదవ్, సహానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**బనగానపల్లె, డిసెంబర్23, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని శ్రీ చైతన్య అకాడమిక్ స వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీధాత్రి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు అందరు గణిత ప్రాజెక్టులను ప్రదర్శిస్తూ వాళ్ల ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్శను తల్లిదండ్రులు చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ చౌదరి, కో ఆర్డినేటర్ గోవింద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపప్రధాన ఉపాధ్యాయులు సమీర్ కుమార్, అకాడమిక్ డీన్ హరీష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**ఆలూరు రూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ఆయన వ్యాఖ్యలు దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని తక్షణమే అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి ఆయన పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఐ దిలీప్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఒక బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని దేశంలో జరుగుతున్న ఆర్థిక కుంభకోణాలకు అజ్యుడైన అదానీ పై విచారణ కోరుతున్న ప్రతిపక్ష పార్టీని ఎదుర్కొనే ధైర్యంలేక బీజేపీ నాయకులు, మంత్రులు ఇటువంటి చర్యలకు పూనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కూటమి నుండి వైదొలిగి ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, హోళగుంద మండల ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, హుళేబీడు రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబుకు 2 రోజులు జైలు శిక్ష



నంద్యాల, డిశంబరు 23, ప్రభాతవార్తప్రతినిది

నంద్యాల హరిజన పేటకి చెందిన కొమ్ము మధు అనే వ్యక్తి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా మెజిస్టేట్ రెండు రోజులు జైలు శిక్ష చెప్పారు. నంద్యాలోని హరిజన పేటకు చెందిని కొమ్ము మదు మద్యం తాగి అసభ ్యంగా ప్రవర్ధించరాఇన స్థానికులు పిర్యాదు మేరకు నంద్యాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు అనంతరము అతనిని మెజిస్టేట్ వద్ద హాజరు పసరచగా 2 రోజుల పాటు జైలు శిక్షను జర్జి విదించారు. అనంతరము అతనిని నంద్యాల సబ్ జైలుకు తరలించారు.

## రైతు దేశానికి వెన్నముక

**–రైతులను సన్మానిస్తున్న దృశ్యం**



**చాగలమర్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** అన్నంపెట్టె రైతే దేశానికి వెన్నముకలాంటి వాడని వైఎసా ్సర్‌సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్‌పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహాబూబ్ వలి కాలనీలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంతర్జాతీయ రైతు దినోత ్సవం సందర్భంగా షేక్ బాబులాల్ ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించారు. ఈసందర ్భంగా రైతులు ప్రదీప్, మాధవరావు, శ్రీను, షరిఫ్ గుల్లి డాక్టర్, కృష్ణ, జి ప్రదీప్, రమేష్, జనార్ధన్, కిట్టు, పొలిమేర షరిఫ్‌లను శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తారన్నారు. అలాంటి రైతులను ప్రతిఒక్కరు గౌరవించాలని దేశానికి రైతే రాజు అనే నానుడి పెద్దలు అన్నమాట నిజమేనన్నారు. రైతు లేనిదే దేశాలు లేవని పేర్కొన్నారు. అలాంటి రైతులను ప్రభుత్వాలు కూడ ఆదుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మహ్మద్ సోహెల్, గేట్ల మాబు, మండల ఉపాధ్యక్షులు ముల్లా మహమ్మద్ రఫీ, వైసీపీ మండల యువత అధ్యక్షుడు వార్డు మెంబర్ పెయింటర్ షరీఫ్, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ఖాదర్ బాష, చిన్నరాముడు, ముల్లా షేక్షావలి, అబ్దుల్లా, ముల్లా వలిసాహేబ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల పనులను వెంటనే పున:ప్రారంభించాలి



**ఆదోని, డిసెంబరు 23, ప్రభాతవార్త :** పట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాల పనులను వెంటనే పున:ప్రారంభించాలని విద్యార్థి జేఏసి నాయకులు షాబీర్ భాష, శీను, లింగప్ప, ఉదయ్, అఖండ, రమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం జేఏసి విద్యార్థి యువజన సంఘాల ఆద్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పట్టణంలోని వైద్య కళాశాల పనులు అర్థాంతరంగా ఆగిపోవడం వలన ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన అడ్మిషన్లు నిలిచిపోయాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నా ప్రజలు–నా విద్యార్థులు–నా ప్రాంతం–నా ఆదోని వాసులు అని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ ఎమ్మెల్యే కనీసం ఒక చిన్న ప్రెస్‌మీట్ కూడా పెట్టకపోవడం చాలా బాధాకరమన్నారు. మెడిశాల కళాశాల పనులు పూర్తయితే పశ్చిమ ప్రాంత నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందచేశారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ మీ న్యాయమైన సమస్యను కచ్చితంగా రాబోయే రోజుల్లో అసెంబ్లీలో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసి నాయకులు శేఖర్, శివ, అశోక్, పవన్, శశి, మల్లికార్జున, మోహన్, వీరేష్, శ్రీకాంత్, జాన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలలో అందరికి అవకాశం కల్పించాలి

**ఆదోని, డిసెంబరు 23, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ బదిలీలలో అందరికి అవకాశం కల్పించాలని ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసి సుంకన్న అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌టియు భవన్ నందు ఎస్‌టియు ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్‌టియు మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో జరగబోయే ఉపాధ్యాయ బదిలీలను 2025 మే 30వ తేదీన కటాఫ్ తేదీగా తీసుకోవడం ద్వారా 2017లో బదిలీలు పొందిన వారు, 2023లో పదోన్నతి ద్వారా సుదూర ప్రాంతాలకు వెళ్లినవారు బదిలీలు పొందే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని కావున ఉపాధ్యాయ బదిలీల్లో విద్యాసంవత్సరాలకు అనుగుణంగా బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే వచ్చే ఏడాది నుండి జీఓ 117ను రద్దు కావడం ద్వారా, హైస్కూల్, ప్లస్ స్కూళ్లు రద్దు కావడం ద్వారా చాలామంది స్కూల్ అసిస్టెంట్లు రేషనలైజేషన్ గురవుతారు కాబట్టి అలాంటి వారికి రీ–అపోర్షన్ పాయింట్లు కేటాయించే విధంగా విద్యాశాఖాధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతర ఎస్‌టియు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడారు. ఈ సమావేశంలో కౌతాళం మండల ఉపాధ్యక్షుడు అంజనయ్య, సీనియర్ నాయకులు వేణుగోపాలరావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలను వేగవంతం చేయండి

చాగలమర్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:

మండలంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు, ఏఎన్ఎంలు నిర్వహిస్తున్న వైద్యపరమైన ఇంటింటి సర్వేలను వేగవంతం చేయాలని నోడల్ అఫీసర్ చాగలమర్రి ప్రభుత్వాసుపత్రి డిడిఓ డా.జగదీష్ చంద్రారెడ్డి, డా.ఆంజలిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ మాతశిశు సంరక్షణ నమోదు వారికి అందించే సేవలను సచివాలయాల వారిగా సమీక్ష నిర్వహించారు. గర్భవతులపై నిర్వహించే సర్వేలో 80 శాతం కంటే తక్కువచేసిన వారు 100 శాతం పూర్తిచేయాలని తెలిపారు. ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్న ఎన్‌సిడిసిడి 3.0 ఇంటింటి సర్వేపై సమీక్షించారు. 18 సంవత ్సరాలు పైబడిన ప్రతిఒక్కరికి బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ ఎత్తు, బరువు వంటి టెస్టులు చేయాలన్నారు. అలాగే నోటీక్యాన్సర్ బ్రస్ట్ క్యాన్సర్ సర్వైకెల్ క్యాన్సర్‌లపై అవగాహన కలి ్పంచారు. ఇంటింటి సర్వేలను క్రమం తప ్పకుండా క్వాలిటిగా నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్ నందు పిల్లలకు ఫోర్‌డి కేసుల కొరకు సర్వే నిర్వహించాలన్నారు. ఫోర్‌డి కేసులను పిల్లల్లో పుట్టుకతో వచ్చిన లోపాలను గురి ంచి వాటిని అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో డా.అంజలి, డా.సుల్తానా, సిహెచ్‌ఓ రమణమ్మ, వెంకటమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ముత్యాలపాడు ఎంపిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు

**గోనెగండ్ల డిసెంబరు 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో రెండు రోజులుగా కిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది. లోక రక్షకుడిగా ఉన్న ప్రభువు క్రీస్తు రూపంలో భూలోకంకు వచ్చిన రోజును క్రిష్టయన్స్ కిస్మస్ గా జరుపుకుంటారు. ఏసుప్రభువు లోక రక్షణ కోసం తన రక్తాన్ని చిందించిన గొప్ప వ్యక్తి అని క్రిష్టయన్స్ కొనియాడారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో సుందర ంగా అలంకరించారు. ప్రభువు రాక కోసం ప్రత్యేక గీతాలను అలపిస్తు క్రిష్టయన్‌లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కిస్మస్ ట్రీ, రాత్రి కొవ్వత్తుల వెలుగులతో శుభాకాంక్షలు జరుపుకోవటం, ప్రభువు జన్మించాడని గుర్తుగా కిస్మస్ స్టార్‌లను ఏర్పాటు చేసుకోవటంలో నిమగ్నమయ్యారు.



# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను అరెస్టు చేయాలి

**: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మంత్రి పదవి తొలగించాలి**



**ఆత్మకూరు, డిసెంబర్23, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసి, భారత రాజ్యాంగాన్ని కించపరిచి అవమానపరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘాలు, మాల మహానాడు, బిసి సంఘం, గిరిజన సంఘం, మైనార్టీ సంఘం, సిపిఎం, సిపిఐ, కెవిపిఎస్ సంఘాలు డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి గౌడ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మాలమహానాడు డివిజన్ నాయకులు మురహరి మల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో పట్టణ ప్రముఖ వైద్యులు, బిసి సంఘం సీనియర్ నాయకులు నాగన్న మాట్లాడుతూ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన అమిత్‌షాపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రణాళికతో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జయకృష్ణ, మాలమహానాడు రాష్ట్ర నాయకులు సాంబశివుడు, సిపిఎం నాయకులు రణదీర్, సిపిఐ ప్రతాప్, గిరిజన సంఘం నాయకులు నరసింహానాయక్, మైనార్టీ నాయకులు ఇలియాజ్ ఖాన్, బిసి సంఘం నాయకులు రామకృష్ణుడు, వెలుగోడు సర్పంచ్ జయపాల్, మాలమహానాడు నాయకులు మల్లె ఎలిషా, శీలం శేషు, పి.కేశాలు, రామాబాలాజినాయక్, రామ్ నాయక్, సుధాకర్, క్రిస్టపర్, స్వామిదాసు, పాములపాడు అబ్రహం, కొత్తపల్లి సురేష్, రాఘవేంద్ర, సిపిఎం స్వాములు, కెవిపిఎస్ బాస్కర్, మహిళ నాయకురాలు దరగమ్మ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం




**నంద్యాల హాస్పటల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని రాయల్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత దేశం ఐదవ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతుల విజేతగా గుర్తింపు పొందిన సంధర్భంగా ప్రతి ఏడాది డిసెంబర్ 23న ఆయన పుట్టినరోజు సంధర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ యాకూబ్, రామచంద్రారెడ్డి మాట్లాడుతు రైతు ఈ దేశానికి వెన్నెముక లాంటి వారని వారికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని, తమ కుటుంబాలు 50 ఏళ్ళుగా వ్యవసాయం చేస్తున్నాయని వారు తెలిపారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. కరస్పాండుంట్ ఇషాక్‌వలి, ఉపాధ్యాయ బృందం, రైతులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో కాలభైరవుని జన్మదిన వేడుకలు

**కొలిమిగుండ్ల, డిసెంబర్23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి గుడి ఎదురుగా ఉన్న కొండ పై వెలసిన శ్రీ కాలభైరవుని దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని పేరం బ్రదర్స్ సొంత నిధులతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పేరం సూర్యనారాయణరెడ్డి, పేరం నాగేశ్వరరెడ్డి, రఘునాథరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ జయనాయక్, ఏఎస్ఐ నాయక్, పోలీసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

**గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** రైతుల భూ సమస్యలను పరిష్కరిండమే ప్రభుత్వ ధ్యేయమని గూడూరు తాహశీల్దార్ రామాంజినేయులు అన్నారు. సోమవారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యాక్రమానికి గూడూరు ఎంపీపీ సునీతమ్మ, నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లాంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తాహశీల్దార్ రామాంజినేయులు మాట్లాడుతూ ఎంతో కాలం నుంచి రైతులు భూ సమస్యలపై సతమతమవుతున్నా వాటిని తమ దృష్టికీ తసుకురావాలన్నారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 30 రైతులు వారి పొలం సమస్యల గురించి సదస్సు దృష్టికి తెచ్చారు. రెండవ చైర్మన్ లక్ష్మన్న, డిప్యూటీ తాహశీల్దార్ ధనుంజయరెడ్డి, మండల సర్వేయర్ బాల నాయక్, విర్వోలు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు

**– శాంతి స్వభావము కలిగి జీవించాలి – కరస్పాండెంట్ ఫాదర్ జాన్ డేవిడ్**

**ఆదోనిలీగల్, డిశంబర్23, ప్రభాతవార్త:** ఆదోని పట్టణంలోని సెయింట్ ఆంథోనియో ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జాన్ డేవిడ్ మాట్లాడారు. శత్రువును సైతం ప్రేమించాలన్నదే యేసుక్రీస్తు మార్గమన్నారు. శాంతి స్వభావము కలిగి జీవించాలని, మానవాళికి ఆయన బోధన చేశారన్నారు. విద్యార్థి దశ నుంచే సహనం, ఓర్పు అలవర్చుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చిన్నారులకు సూచించారు. అంతకుముందు విద్యారు ్థలు సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సిస్టర్ రేణుక, పూర్వపు విద్యార్థి డాక్టర్ అంజనప్ప, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రబీలో సాగు చేసిన పంటలకు భీమా గడువు పెంపు

**ఆత్మకూరు, డిసెంబర్23, ప్రభాతవార్త:** రబీ సీజన్‌లో సాగు చేసినటువంటి పంటలకు భీమా చేసుకోవడానికి గడువును ఈనెల 31వ తేది వరకు ప్రభుత్వం పొడిగించిందని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, జొన్న, మినుము, వేరుశనగ, ఉల్లి పంటలు వేసిన రైతులు కష్టమ్ హైరింగ్ సెంటర్ వద్దకు వెళ్లి తప్పని సరిగా పంటల భీమా కింద ప్రీమియం చెల్లించాలంటే రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ చేయని రైతులకు భీమా వర్తించదన్నారు. రైతులందరు పంటల భీమాను చేయించుకుని పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని రైతులకు తెలియజేశారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వెండిపళ్లెం వితరణ

**బనగానపల్లెరూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి అనంతపురానికి చెందిన జి.జ్యోతిర్మయి వారు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి 897గ్రాముల వెండి పళ్లాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మకు సోమవారం అందజేశారు. ఈ మేరకు ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. తదనంతరం ఆలయ వేదపండితులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర్లకు పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, డిసెంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె బండి బ్రహ్మానందరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్‌శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

**నంద్యాల హాస్పటల్ 23, ప్రభాతవార్త :** పట్టణంలోని వై.యస్.ఆర్.నగర్‌లోని 38వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో దైవసేవకులు ఫాస్టర్లు మాట్లాడుతు యేసు క్రీస్తు ప్రభువు పునరుద్దానుడై జన్మించిన జననం గురించి వివరించి ప్రార్ధనలు చేశారు. శత్రువులను ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతి దూత అని కొనియాడారు. ఆయన భోదనలు కేవలం ఓదో ఒక మతానికి మాత్రమే సంభంధినవి కావని యావత్తు మానవాళికి మేలు చేసేవని ఆయన తెలిపారు. అనంతరం బుగ్గరాముడు మాట్లాడుతు క్రిస్మస్ పండుగ సంధర్భంగా తన వంతుగా వికలాంగులు, వితంతువులకు, వృద్దులకు దాదాపు 300 మందికి నూతన బట్టలు, 100 మంది దైవసేవకులైన ఫాస్టర్లకు నూతన వస్త్రములు మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ తులసిరెడ్డి చేతులమీదుగా పంపిణి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేకులు పాల కిషోర్, సోమ్లానాయక్, యూసుఫ్ నాయక్, బాలరాజ్, ఉత్తర జోసెఫ్, ఏంజెల్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగళదహాల్ పాఠశాల కాంప్లెక్స్‌ను యధావిధిగా కొనసాగించాలి

**హొళగుంద, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని ఇంగళదహాల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 1964లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిటిసి మల్లికార్జున, సర్పంచ్‌లు ఇంగళదహాల్ ప్రమీదవతమ్మ, ఎండి హళ్లి సుధాకర్, పెద్దగోనెహాల్ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి, సర్పంచ్ చంద్రన్న, గ్రామపెద్దలు అన్నారు. సోమవారం తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆనాడు పాఠశాల ఏర్పాటు చేసినప్పుడే పాఠశాలకు కాంప్లెక్స్‌ను ఇవ్వడం జరిగిందని కానీ గత కొన్ని రోజుల క్రితం స్కూల్ కాంప్లెక్స్ రిఆర్గనైజింగ్ పేరుతో ఉన్న కాంప్లెక్స్‌ను తొలగించడం జరిగిందని తొలగించడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఇంగళదహాల్ పాఠశాల 1964లో ఏర్పాటు చేశారని అలాగే సువిశాలమైన 7.65ఎకరాల స్థలం అలాగే రోడ్డు రవాణా సౌకర్యం, బాలుర వసతి గృహం పాఠశాలలో అదనపు తరగతి గదులు అన్ని వసతులు ఉన్న పాఠశాల కాంప్లెక్స్‌ను ఎలాంచి సమాచారం ఇవ్వకుండ తొలగించడం దారుణమన్నారు. గ్రామపెద్దలు శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, యూత్ అసోసియేషన్ సభ్యులు రఫీ, రాజు, శేఖర్, మల్లికార్జున, బాబు, పంపాపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరింత భాధ్యతను పెంచిన అవార్డు..!

**– బిఎస్ఎఫ్ కానిస్టేబుల్(జవాన్) రామాంజనేయులు**

**పత్తికొండ, డిసెంబరు 23, ప్రభాతవార్త**

అవార్డు తనపై మరింత భాద్యతను పెంచిందని బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ రామాంజనేయులు అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా బిఎస్ఎఫ్ కానిస్టేబుల్(జవాన్) రామాంజనేయులు అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఎన్నో సేవలు చేసినందుకు కేంద్ర దళాల నుండి అవార్డు అందచేయడం జరిగిందన్నారు. తాను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించినట్లు తెలిపారు. ఈ గౌరవం పత్తికొండ ప్రజలకు ఎంతో సంతోషకరమని అన్నారు. అంతకుముందు బిఎస్ఎఫ్ కానిస్టేబుల్(జవాన్) రామాంజనేయులును పట్టణ ప్రజలు, అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికి జూ.కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్‌వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, ఆస్పరి నరేంద్ర, రామాంజనేయులు, నరేష్, కరణం చంద్రమోహన్, ఫిజికల్ అధ్యాపకులు రామాంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ వీరేశప్ప, అగ్రహారం సుధాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ ఎల్లార్తిలో ఉండాలి

**హొళగుంద, డిసెంబరు 23, ప్రభాతవార్త**

ఎల్లార్తికి కేటాయించిన స్కూల్ కాంప్లెక్స్‌ను ఎల్లార్తిలో ఉంచాలని యువనేత ఎస్‌కె గిరి అన్నారు. సోమవారం మండల విద్యాధికారి సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లార్తి గ్రామంలో అన్ని రకాల వసతులు ఉన్నాయని ఉపాధ్యాయులు రావడానికి రోడ్డు రవాణా మార్గం కూడా ఉందని స్కూల్ కాంప్లెక్స్ ఉంటే ఎల్లార్తి పాఠశాల అభివృద్ది అవుతుందని కావున కేటాయించిన స్కూల్ కాంప్లెక్స్ ఎల్లార్తిలో ఉండాలని జిల్లా అధికారులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, జిలాన్, గాదిలింగ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**రచ్చుమర్రి(మంత్రాలయం), డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన మజ్జిగ నాగేంద్ర అనేవ్యక్తి ఆదివారం రాత్రిజరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డిసోదరుడు రామకృష్ణారెడ్డి సోమవారం మృతిచెందిన నాగేంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. నాగేంద్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం చేశారు. నాగేంద్ర కుటుంబాన్ని టిడిపి పార్టీ తరుపున అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరివెంట టిడిపి నాయకులు పోలివీరేష్, పోలిశివ, హుసేని, డీలర్ హనుమంతు, ఈరన్న, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాయలంలో ఉన్న శ్రీ పరిమళ విద్యానికేతన్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఏఓ ఈరన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేశారు. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రావు, రాఘవేంద్రాచార్, వాణిశ్రీ, నాగలక్ష్మి, పిఈటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిపై చేయి చేసుకున్న ఎంఈఓను విధుల నుంచి తొలగించాలి



**కర్నూలు విద్య , డిసెంబర్ 23, ప్రభాతవార్తః** విద్యార్థినిపై చేయి చేసుకున్న ఎమ్మిగనూరు ఎంఈఓ-2 మధుసూధన్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఎమ్మిగనూరు ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థి తల్లిదండ్రులు జిల్లా జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ ఎమ్మినూరు మండల విద్యాధికారి పర్లపల్లె గ్రామ జిల్లా పరిషత్ స్కూల్ పర్యవేక్షణకు వచ్చిన క్రమంలో కీర్తన మర్యాద ఇవ్వలేదు అనే కారణం చెబుతూ అసభ్యంగా మాట్లాడుతూ దాడిచేయడం విద్యాధికారి వృత్తికే మచ్చఅని దాంతో ఆవిద్యార్థినిపై తప్పుడు ఆరోపణలు చేస్తు ఆమెను అవమానించడం దారుణమన్నారు. డిప్యూటి డిఇఓ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో విచారణచేసి 6 రోజులు అవుతున్నా ఇంతవరకు మధుసూదన్‌రాజుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. విద్యాహక్కు చట్టం-2009 అధ్యయనం 4 సెక్షన్ 17 నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరవడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ సాయి ఉదయ్ సిటి నాయకులు అర్యన్ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 16వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 23, ప్రభాతవార్తః**

అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 16వ మహాసభలు డిసెంబర్ 30, 31 తేదిల్లో కర్నూలు నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఈసభలకు అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో పాలకులు మారుతూ ఉన్నప్పటికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మాత్రం రావడం లేదన్నారు. అధికారం చేపట్టిన వెంటనే మెగా డిఎస్సీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని అధికారం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ శాఖల ఖాళీలను పట్టించుకోకుండా 16 వేల టీచర్‌పోస్టులకు సంతకం చేశామని ఆరు నెలల నుంచి ప్రచారం చేస్తు నవంబర్ 6న నోటిఫికేషన్ ఇస్తామని ఇప్పుడుకొన్ని సాంకేతిక కారణాలు చూపిస్తు ఎప్పుడు నోటిఫికేషన్ ఇస్తారో క్లారిటి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కుమారు నాగేశ్వరుడు, మహేష్, చంద్రశేఖర్, రాజేశ్వరీ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ




**హొళగుంద, డిసెంబరు 23, ప్రభాతవార్త**

ఆదోని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రెండ్రోజుల క్రితం నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత్ ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు ఎన్‌ఎండి నజీర్ అహ్మద్ అన్నారు. సోమవారం నిర్వహించిన విజేతల అభినందన సభలో హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థి బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ద్వారకానంధారి, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు పారకుండ పరిష్కారమార్గం చూపాలి

**దేవనకొండ, డిసెంబరు 23, ప్రభాతవార్త**

దేవనకొండ చెరువు కట్ట వద్ద నీరు పారకుండ పరిష్కారమార్గం చూపాలని జనసేన నాయకులు ఉచ్చురప్ప, రామాంజనేయులు, గోవిందు, నరేష్‌లు అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ గౌరిదేవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చెరువు కట్ట దగ్గర పై నుంచి హంద్రీనీవా నీరు రోడ్డుపైన పారడం వలన రోడ్డు పాచి పట్టి అటు వైపు వెళ్లే పల్లెదొడ్డి, తలమర్రి, గుండ్లకొండ, ఓబులాపురం, జిల్లేడుబుడకలతో పాటు దాదాపుగా 12 గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణాన్ని సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రైతులు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండ కల్వర్టు నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారమార్గం చూపాలని ఎంపిడిఓను కోరారు. ఇంజనీర్‌తో చర్చించి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కర్నూలులో బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన

**: పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.పూర్ణచంద్ర రావు**



**కర్నూలు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా బహుజన సమాజ్వాది పార్టీ అధ్యర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఈనెల 24వ తేదీ మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో ఉదయం 10 గంటలకు, కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ నందు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిజిపి మరియు పార్టీ ఏపీ కోఆర్డినేటర్ డా జుజ్జవరపు పూర్ణచందర్రావు పాల్గొని మీడియాని ఉద్దేశించి మాట్లాడుతారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ధర్నాకి అన్ని నియోజకవర్గాల నుండి కార్యకర్తలు, మద్దతుదారులు వచ్చి అమిత్ షా నుండి బేషరతు క్షమాపణలు, రాజీనామా కోరుతూ నిరసన తెలుపుతారు.

## పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**– కర్నూలు జిల్లా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు**

**– బిసి బాలికల వసతిగృహం ఆకస్మిక తనిఖీ..**



**వెల్దుర్తి, డిసెంబర్23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బిసి బాలికల వసతిగృహాన్ని సోమవారం కర్నూలు జిల్లా అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలో డార్‌మెటరీ గదులను, వంటగదిలో వంటకు వాడే వస్తువులను ఆన పరిశీలించారు. విద్యార్థినీలతో ఆయన వసతిగృహంలో మౌలిక వసతులు, ఆహారంపై ఆరా తీశారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పదోతరగతిలో ఉతీ ్ర్ణత సాధించేందుకు అవగాహన కల్పించాలన్నారు. సమ్మెటివ్ పరీక్షల విషయాలను వసతిగృహ అధికారిణి శైలజను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీల వసతులు, వారికి అందించే ఆహారం, క్రమశిక్షణతో వసతిగృహంలో విద్యార్థినీలు ఉండడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వార్డెన్ శైలజను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యాహక్కు చట్టం కనుమరుగు కాకుండా కాపాడండి

**నంద్యాల టెక్కె, 23 డిసెంబరు, ప్రభాతవార్త:** ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉచిత విద్యను అభ్యసించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత విద్యాహక్కు చట్టం కనుమరుగు కాకుండా కాపాడాలని ఎఫ్‌ఈఎస్‌పిఏ (ఫ్రీ ఎడ్యుకేషన్ స్టూడెంట్ పేరెంట్ అసోసియేషన్) సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ జి.రాజకుమారికి వినతిపత్రం అందజేయగా కలెక్టర్ స్పందిస్తూ ఆర్‌టీఈ 12(1)సీ గురించి విచారణ జరపమని ప్రొసిడింగ్ లెటర్ రెండురోజుల్లో డీఈఓకు పంపుతామని హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా సభ్యులు వెంకటసుబ్బయ్య, జి.సుబ్రహ్మణ్యం, బి.లావణ్యలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి వరకు చదువుకునేందుకు 25శాతం సీట్ల ఉచిత విద్య ప్రకటించిందని కాని నేడు రాష్ట్రంలో ఎక్కడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఫీజు కట్టలేదని పిల్లలను బయటకు పంపుతున్నారని ప్రభుత్వం జారీ చేసిన జీఓ గురించి ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రకటన రాలేదని పాఠశాలల యాజమాన్యం చెబుతున్నారని అన్నారు. ఈవిషయంపై ఎంఈఓ బ్రహ్మంను కలిసి వివరించామని ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని దీంతో తమ పిల్లలు చదువును మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధికారులు అబివృద్ధిలో భాగస్వాములు కండి

**చిప్పగిరి, డిసెంబరు 23, ప్రభాతవార్త**



అధికారులు అభివృద్ధిలో భాగస్వాములు కండి అని చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపిఆర్‌డి బాలన్న అధ్యక్షతన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ అల్లాబకాష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ గృహాలపై దృష్టి సారించాలన్నారు. నిరుపేదలైన ఇల్లు లేని లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో అభివృద్ది పనులపై కూడా పంచాయతీ కార్యదర్శులు దృష్టిని సారించాలన్నారు. విధినిర్వహణలో ప్రతి అధికారి అంకితబావంతో విధులు నిర్వహించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భవ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్, పంచాయతీ కార్యదరు ్శలు సురేంద్రనాథ్, నరసింహ, సుధీర్ కుమార్, జయరాం నాయక్, షమీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 27న ఉద్యోగ మేళ

**ఆదోని, డిసెంబరు 23, ప్రభాతవార్త**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాక్ శిక్షణ కేంద్రం నందు ఈ నెల 27వ తేదీన పట్టణంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన టాటా క్యాపిటల్, సంగీత మొబైల్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని దీనికి డివిజన్‌లోని ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమా, బిటెక్, ఎంబిఏ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. 18సం॥ల నుండి 35సం॥ల లోపు వయసుల గల వారు అర్హులన్నారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న వారు అర్హులని ఇందులో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రూ.15వేలు నుండి రూ.30వేల వరకు జీతం ఉంటుందని ఇతర అలవెన్స్ ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9177413642ను సంప్రదించాలన్నారు.

## నేడు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ, డిసెంబరు 23, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఎంబియం చర్చి సంఘ పెద్దలు మరియు యూత్ ఆధ్వర్యంలో నేడు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు మాద్దన, బాలయ్య, పెద్దయ్య, మహేష్, ఆనందు, మల్లయ్య, రోకిలి లక్ష్మన్న, నందవరం ప్రకాష్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్బంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు ఎంట్రీఫీజు రూ.500లు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.30వేలు కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి, రెండో బహుమతి రూ.20వేలు మొగతాల్ అరుణ్‌కుమార్, మూడో బహుమతి రూ.10వేలు దాసరి లుముంబ, నాల్గో బహుమతి రూ.7వేలు రామచంద్ర, ఐదో బహుమతి రూ.5వేలు ఆటో యూనియన్ మనోహర్, మహేష్, సురేష్, రాము, రాజులు అందచేస్తున్నట్లు తెలిపారు. అన్నదాతలు గిరిపోగు ఇల్లెస్ జిపి లింగన్న, పులి అబేద్నగో, (ఊరఫ్)పులి పేతురయ్య, పులి నరేష్‌లు క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించనున్నారు. ఈ మ్యాచ్‌లు పిఈటి బృందంచే నడిపించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు బన్ని 9390518706, చంటి 9642045942, పులినరేష్ 9642045942లను సంప్రదించాలన్నారు.

## 23 స్టడీ మెటీరియల్ పంపిణి



**చాగలమర్రి, డిసెంబర్ 23, ప్రభాతవార్తః**

మండలంలోని పెద్దబోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి బోధించే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు స్టడి మెటీరియల్‌ను యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పంపిణి చేశారు. ఈసందర్బంగా యూటిఎఫ్ జిల్లా అడిట్‌కమిటీ సభ్యులు డెన్ని జాన్సన్ మాట్లాడుతూ మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూరిబా పాఠశాలల్లో కూడ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు 10వ తరగతి స్టడి మెటీరియల్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈస్టడి మెటీరియల్ ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి 10లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం కాత్యాయిని, ఉపాధ్యాయులు రవీప్రకాష్‌రెడ్డి, నాగేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, ఆశా జ్యోతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజిల్ పాఠశాలలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

**వెలుగోడు, డిసెంబర్ 23, ప్రభాతవార్తః**

స్థానిక లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సోమవారం పాఠశాల కరస్పాండెంట్ డా.ఎంఎఫ్ ఇమ్మానియేల్, పాస్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం పాస్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత ఆశయాలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం కార్యచరణను ఏర్పాటుచేసుకొని దానికనుగుణంగా లక్ష్యాలు సాధించాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో సొసైటి డైరెక్టర్‌సుల్లాన్ మోహిద్దిన్, ప్రధానోపాధ్యాయురాలు అప్పియా ప్రశాంత, ఉపాధ్యాయులు అనిల్, సలీం, నూరుల్ అమీన్, రవి, మాలిక్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆ..మద్యం దుకాణం అంటే.. హడలే..!

- ఇక్కడ పర్మిట్లు లేకున్నా.. కౌంటర్లు ఏర్పాటు
- బహిరంగ ప్రదేశాలను అడ్డగా మార్చుకున్న మద్యం ప్రియులు
- షరతులను గాలికొదిలాశారు ..!!

**కోడుమూరు,డిసెంబర్ 23, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణ శివారులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణ నిర్వాహకుడు కూటమి ప్రభుత్వ షరతులను గాలికొదిలాశాడు. ఇక్కడా అంతా నా .. ఇష్టం అనే దొరణితో వ్యవహరిస్తున్నా... అటు పక్క ఎక్సైజ్ అధికారులు కానీ,స్థానిక లోకల్ పోలీసులు కానీ అటు వైపు వెళ్లక పోవడం గమనార్హం. దీంతో దుకాణం పక్కనే కౌంటర్ ఏర్పాటు చేసి యథేశ్చగా మద్యం తాపిస్తూ వారెవ్వా .. అనుకునే రీతిలో వ్యవహరించడం శోచనీయం. అంతే గాక ఆ షాపు ఎదురుగా ఉన్న రహదారి ఇరువైపుల ఎక్కడ అక్కడ పడితే అక్కడ బహిరంగ ప్రదేశాలాను మద్యం ప్రియులకు అడ్డాగా మార్చడం ఆ వ్యాపారి జబర్దస్తను ప్రదర్శించడంతోనే ఆ దుకాణం వైపు చూడడం మానేశారో అన్నట్లుగా తెలుస్తోంది. దీంతో ప్రధాన రహదారి పక్కన



ప్రతి రోజు అటు వైపు వెళ్లే రోజు వారి కూలీ పనులకు వెళ్లే మహిళలకు,పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నా వాటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారనే విషయం స్పష్టం అవుతోంది. వీటిని నియంత్రించాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలువురికి ఆశ్యర్యాన్ని కల్గిస్తోంది. బహిరంగ ప్రదేశాలల్లో మద్యం తాపితే చర్యలు తీసుకుంటామని, అంతే గాక మద్యం దుకాణం దగ్గర అనుమతుల్లేకుండా కౌంటర్లను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వ షరుతుల నిబంధనలను ప్రయోగిస్తామని స్థానిక ఎక్సైజ్,సివిల్ పోలీసు అధికారులు పెద్ద ఎత్తున చేసిన ప్రకటనలు వాటిని ఆమలుపర్చడంలో ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు కూడా మూటకట్టుకున్నారు. పట్టణంలో ఉన్న ఐదు మద్యం దుకాణాలు ఉండగా వీటిలో ఒక్కటి రాష్ట్ర మంత్రి అనుచరునికి చెందినదనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ ప్రచారంతోనేమో ఆ దుకాణదారుడు ప్రభుత్వ ఆదేశాలను పాటించడం లేదని సర్వత్రా ఆరోపణలు వినవస్తున్నాయి. మద్యం అమ్మకాలల్లో ఎంతటి వారైనా మద్యం అమ్మకాల నియమాలను పాటించాలని, ఈ నియమాలను ఎంతటి వారైనా ఉపక్షించేది లేదని కూటమి ప్రభుత్వం చేసిన హెచ్చరికలు గోడలకే పరిమితం అయ్యావనే విమర్శలు వినవస్తున్నాయి. దీంతో ఇక్కడ ఉన్న దుకాణాల కంటే పట్టణ శివారులో ఉన్న మద్యం దుకాణదారుడు గ్రామాల్లో భారీగా బెల్టు షాపులను ఏర్పాటు చేసుకొని మద్యం వ్యాపారాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఏది ఎమైన మద్యం విక్రయాలను నిబంధనల మేరకు వ్యాపారాలు సాగించని వాటిపై నిశితంగా వ్యవహరించాల్సిన ఎక్సైజ్,సివిల్ పోలీసులు స్థబ్దతను పాటిచండం ఎంత వరకు సమంజసమనేది కొసమెరుపు.

# మొసలి కలకలం..!

- మూగలదొడ్డి చెరువు సమీపంలో భారీ మొసలి..
- భయాందోళన చెందుతున్న గ్రామ ప్రజలు..
- అధికారులకు సమాచారం ఇచ్చిన గ్రామ సర్పంచ్..

**మూగలదొడ్డి(కోసిగి), డిసెంబరు 23, ప్రభాతవార్త** కోసిగి మండల పరిధిలోని మూగలదొడ్డి గ్రామ సమీపంలో నిర్మించిన గురురాఘవేంద్ర రిజర్వాయర్ సమీపంలో సోమవారం సాయంత్రం భారీమొసలి కనిపించి కలకలం రేపింది..రిజర్వాయర్ నుండి నీరు పారేందుకు ఏర్పాటు చేసిన కాలువలోని ముళ్లపొదల్లో ఈ మొసలి కనిపించింది..దీంతో గ్రామస్తులు భయాందోళన చెందారు..కొంతమంది యువకులు సాహసించి దానిని పట్టుకునేందుకు తాళ్లతో, కర్రలతో ప్రయత్నించారు..అయినప్పటికి అది అక్కడే పొదల్లోనే ఉండిపోయింది..ఇది గురురాఘవేంద్ర చెరువులో నుండి బయటి వచ్చిందేమోనని, లేక సమీపంలో ఉండేతుంగభద్ర నది నుండి వచ్చిందేమోనని గ్రామస్తులు అయోమయం పడుతున్నారు..ఇంత భారీ మొసలిని తాము ప్రత్యక్షంగా తొలిసారిగాచూస్తున్నామని గ్రామస్తులు తెలుపుతున్నారు..కాగా ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కురువ శివమ్మ తన భర్త సోమేష్‌తో కలసి సంబందింత శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.. అధికారులు వచ్చి ఈ భారీ మొసలిని బందించే వరకు తమకు





నిద్ర ఉండదని వారుతెలుపుతున్నారు..ఇన్ని రోజుల ఎక్కడ ఉందోనని, అయితే ఇదే ప్రాంతంలో గొర్రెల దందును మేపుకుంటూ కొంత మంది గొర్రెల కాపరులుఈ చెరువు సమీపంలో ఉన్నారు..ఈ గొర్రెల మందను పసికట్టి ఈ మొసలి వచ్చి ఉంటుందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.. ఏది ఏమైనప్పటికి మొసలి గ్రామంలోకి వస్తే చాలా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.. కాగాసంబందిత అధికారుల రాక కోసం గ్రామస్తులు వేచి చూస్తున్నారు..

# దీక్ష శిబిరాన్ని సందర్శించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, డిసెంబర్23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద గత ఆరు రోజుల నుండి గనుల యజమానులు దీక్ష చేస్తున్న విషయం విదితమే. సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి గనుల యజమానులు, లారీ ఓనర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, కార్మికులు, ఫ్యాక్టరీ యజమానులు వీరందరితో వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిక్కేపల్లి రామచంద్రారెడ్డి, చిలకల నారాయణరెడ్డిలు గనుల పై ఉన్న సమస్యలను మంత్రికి వివరించారు. పెంచిన కన్సరేషన్ అమౌంట్‌ను తగ్గించాలని మంత్రిని కోరారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2014 నుండి 2019 మధ్యలో కొలిమిగుండ్ల మండలానికి సంబంధించి అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించి ప్రజల సమస్యలను సీఎంకు వివరించి గతంలో రామ్‌కో యాజమాన్యం కొనుగోలు చేసిన భూములు కోల్పోయిన



రైతులకు రెండోసారి ఎకరాకు రూ.75వేలు ఇప్పించిన ఘనత బీసీ జనార్దన్‌రెడ్డికే దక్కిందన్నారు. కొలిమిగుండ్ల మండలంలో వైసీపీకి గతంలో 6500 మెజార్టీని వచ్చిందని అయితే 2024 ఎన్నికల్లో ఆ మెజార్టీని ఢీకొట్టి టీడీపీకి 2500 మెజార్టీ ఇచ్చిన కొలిమిగుండ్ల మండల గనుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మీకందరికి తెలుసునని, ట్రాక్టర్ ఓనర్లు టన్నేజీని లిమిట్‌గా వేసుకుని వెళితే ప్రభుత్వానికి భారంపడదని తెలిపారు. కెపాసిటికి మించి టన్నేజిని వేసుకుని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టవద్దని ఈ సందర్భంగా గనుల యజమానులకు తెలియజేశారు. ఏది ఏమైనా మీ సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు గనుల శాఖ మంత్రికి దృష్టికి తీసుకుపోయి మీకు న్యాయం జరిగే విధంగా నా వంతు కృషి చేస్తానని దీక్ష శిబిరంలో పాల్గొన్న వారికి తెలియజేశారు. బందోబస్తులో భాగంగా సీఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కనకాద్రిపల్లె టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి, అంకిరెడ్డిపల్లె టీడీపీ నాయకులు నంద్యాల రామేశ్వరరెడ్డి, టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, అంకిరెడ్డిపల్లె జయరామిరెడ్డి, మూలే ఉసేన్‌రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, చుక్క వెంకట మల్లారెడ్డి, మీర్జాపురం వేణుయాదవ్ మరియు లారీ యజమానులు, గనుల యజమానులు, కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం..

: జిల్లా ఎస్పీ. శ్రీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల, డిశంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ర్వహించిన జా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారు ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులలో కొన్ని...... 1).మా అమ్మ నుండి మాకు సంక్రమించిన ఉమ్మడి ఆస్తి తన వద్ద ఉంచుకొని బాగపరిష్కారం చేయకుండా నీకు ఎలాంటి సంబంధం లేదని మా రెండవ తమ్ముడు రామ్మోహన్ రావు నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన రామచంద్రరావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు 2020 సంవత్సరంలో మూడు లక్షలు 10 తులాలు బంగారు ఇచ్చి మా తల్లిదండ్రులు కొత్తపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తితో వివాహం చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా అదనపు కట్నం తీసుకురావాలని నా భర్త వారి కుటుంబ సభ్యులు నన్ను శారీరికంగా మానసికంగా వేధిస్తూ ఇంటి నుంచి బయటికి గెంటివేసిరని ప్రస్తుతం మా తల్లిదండ్రుల వద్ద ఉండగా నా భర్తకు మరొక పెళ్లి చేస్తారని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండి అని గోస్పాడు మండలానికి చెందిన నాగ తులసి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 23, ప్రభాతవార్తః** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రజా సమస్యలపరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమానికి 17 ఆర్జీలు వచ్చాయి. వాటన్నింటిని చట్టపరిధిలో గడువులోపు పరిష్కరించాలని అదనపు కమిషనర్ అదేశించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌టెల్ వైఫై పోస్టర్ లాంచింగ్

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 23, ప్రభాతవార్తః** ఎయిటెల్ నెట్‌వర్కు వైఫై పోస్టర్ లాంచింగ్ కార్యక్రమం తమ కార్యాలయం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజిలో ఎయిటెల్ కంపెనీ ముందుకు వెళ్తుందని ఇప్పుడు కస్టమర్లకు ఎయిటెల్ వైఫై ద్వారా మరిన్ని సేవలు అందుతాయని టెక్నాలజిలో మరింత ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం ఎయిటెల్ ప్రతినిధులు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి చేతుల మీదుగా ఎయిటెల్ వైఫై పోస్టర్ లాంచింగ్ చేయడం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రజాసమస్యలను నాణ్యతగా వేగవంతంగా పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని,డిసెంబరు 23,ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో సమస్యలను బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీనివాస రాజు, వేణుసూర్య,డిఎల్‌పిఓ నూర్జహాన్,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్,ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,డ్వామా ఏపిడి లోకేశ్వర్,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ,ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పంచేంద్రియాల్లో కళ్లు ప్రధానమైనవి..

- కంటి వైద్యనిపుణులు డా.యం.కార్తికేయ

**ఆదోనిలీగల్, డిశంబర్23, ప్రభాతవార్త;**



మానవ శరీర భాగాల్లో పంచేంద్రియాలు ప్రధానమైనవని, అందులో కన్నులు అత్యంత ప్రధానమైన భాగం అని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలోని రెండో రోడ్డులో ఉన్న దేశాయ్ నేత్రాలయ ఆస్పత్రి ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ యం.కార్తికేయ అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. కంటి పరమైన సమస్యలు తలెత్తినప్పుడు తక్షణమే కంటి వైద్యులను స్పందించి చికిత్సలు పొందాలన్నారు. వంశపారంపర్యంగా గానీ, షుగర్, బీపీ వ్యాధులు ఉండడం వల్ల గానీ, కంటికి దెబ్బలు తగిలినప్పుడు గానీ కళ్లు పాడైపోయే అవకాశాలు ఉంటాయన్నారు. వెంటనే సంబంధిత కంటి వైద్యున్ని సంప్రదించి చికిత్సలు పొందాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన వారందరికీ 99 శాతం శుక్లాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అలాంటప్పుడు తప్పనిసరిగా కంటి ఆపరేషన్ చేయాలన్నారు. ప్రతివ్యక్తి ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు. తమ దేశాయి నేత్రాలయ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, డబ్ల్యూజేహెచ్ఎస్ (జర్నలిస్టు హెల్త్ స్కీం) కార్డులపై ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వార్తకు స్పందన

: వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తాం

- జిల్లా పౌర సరఫరాల మేనేజర్ వి.నాగసుధ

**హోలహర్వి, డిశంబర్23, ప్రభాతవార్త;** ఈనెల 17వ తేదీన వార్త దినపత్రికలో వరి... వర్రీ అనే శీర్షికన కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ సోమవారం స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. హోలహర్వి మండలంలో ఎల్లెల్సీ కింద వరి పంటను సాగుచేసిన రైతులకు ప్రభుత్వం తరపున వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధాన్యానికి తేమ శాతం ఎక్కువగా ఉంటే ధర తక్కువగా ఉంటుందని, తేమ శాతం తక్కువగా ఉంటే ధాన్యం మద్దతు ధర ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం 20 శాతం నుంచి 21 శాతం వరకు తేమశాతం ఉందని, అలాంటి ధాన్యాన్ని రూ.1950 నుంచి రూ.2100 మధ్య కొనుగోలు చేస్తారన్నారు. తేమశాతం 14 శాతం ఉంటే క్వింటాల్‌కు రూ.2380 చొప్పున కొనుగోలు చేస్తామన్నారు. తేమశాతం 17 శాతం ఉంటే రూ.2950 చొప్పన కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## భారీగా కర్ణాటక మద్యం పట్టివేత..

:-22 పెట్టెలు, రెండు ద్విచక్రవాహనాలు సీజ్..

:-ఒకరు అరెస్ట్..ఇంకొరు పరారు..



**కోసిగి, డిసెంబరు 23, ప్రభాతవార్త** కర్ణాటక అక్రమ మద్యంపై కోసిగి పోలీసులు నిఘా ఉంచారు.. ఇందులో భాగంగా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో కలసి అక్రమ మద్యం రవాణాపై మాటు వేసారు..కాగా సోమవారం ఐరన్‌గల్ రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక మద్యంతో వస్తున్న ఇద్దరిపై దాడి చేసారు..వీరిని చూసిన ఒక వ్యక్తి ద్విచక్రవాహనంను వదిలి పారిపోగా ఇంకొక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.. వీరువచ్చిన ద్విచక్రవాహనంపై 22 మద్యం పెట్టెలు ఉండడంతో అందులో చూడగా సుమారు 2,112 కర్ణాటక మద్యం టెట్రా 90 ఎంఎల్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు..ఇందుకు సంబందించిన డి.బెళగల్ గ్రామానికి చెందిన బోయ చిన్న నరసయ్య అనే వ్యక్తిని అరెస్ట్‌చేసి, రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు..ఇదే నేపథ్యంలో మరో చోట మూగలదొడ్డిగ్రామ మలుపు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి చూసి పారిపోతుండగా వెంబడించి అతనిని పట్టుకునేందుకు ప్రయత్నించారు.. అయితే ఆ వ్యక్తి మోటర్ సైకిల్‌ను దాని మీద ఉండే కర్ణాటక మద్యంను వదిలేసి పారిపోయినట్లు చెప్పారు..ఈ అక్రమ మద్యం 576 ప్యాకెట్లనుస్వాధీనం చేసుకుని పారిపోయిన వ్యక్తి మూగలదొడ్డి గ్రామానికి చెందిన బోయ హరికృష్ణగా గుర్తించినట్లు చెప్పారు..

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**మిడుతూరు డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరు నుండి నందికొట్కూరు వెళ్లే రహదారిలోని పప్పులబట్టి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నందికొట్కూరు కు చెందిన గోపి అనే వ్యక్తి మృతి చెందాడు. గోపి ఆదివారం సాయంత్రం మిడుతూరు నుండి నందికొట్కూరుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోగా వెంటనే గోపీని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు తెలిసింది. మృతుడు నందికొట్కూరులోని శ్రీవాణి పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా తెలిసింది.



## గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య

**మంత్రాలయం,డిసెంబర్ 23,ప్రభాతవార్త:**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఓచెట్టుకు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన సోమవారం జరిగింది. ఎమ్మిగనూరు రోడ్డులో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఓచెట్టుకు యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడికి సుమారు 35సం.లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. యువకుడు నల్లఅంగి,నల్లప్యాంటు ధరించాడు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.పోస్టుమార్టం నిమిత్తం యువకుడి మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు. గుర్తుతెలియని యువకుడిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం పోలీసులు తెలిపారు.

## జొన్న పొలంలో గుర్తుతెలియని శవం

**కొత్తపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ముసలమడుగు గ్రామ పొలిమేరలోని జొన్నపొలంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎర్రమఠం గ్రామానికి చెందిన కొమ్ము శేఖర్ జొన్నపంటలో అనవాలు గుర్తించలేని స్థితిలో శవం లభ్యమయిందని చాల రోజుల క్రితం మరణించడంతో పురుగులు పట్టి సగం భాగాలు తినేశాయని కొత్తపల్లి ఎస్ఐ కేశవ వివరించారు. పోస్టుమార్టం నిర్వహించి భూస్థాపితం చేసినట్లు ఆయన వివరించారు. ముసలిమడుగు గ్రామ తలారి మద్దిలేటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మరబోట్ల లైసెన్స్‌లపై విచారణ



**కొత్తపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్తః** కృష్ణానదిలో లైసెన్స్ లేకుండా మరబోట్ల విషయంపై సోమవారం ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి విచారణ చేపట్టారు. స్వయంగా సంగమేశ్వర ం పరిధిలోని సిద్దేశ్వరం ఘాట్‌ను ఇరిగేషన్ టూరిజం అధికారులతో పరిశీలించారు. అక్కడ మరబోట్ల నిర్వాహకులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానదిలో తిప్పుకునే ప్రతి మరబోటు డ్రైవర్‌కు తప్పకుండా లైసెన్స్ ఉండాలన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశాల మేరకు సిద్దేశ్వరం ఘట్‌ను పరిశీలించి లైసెన్స్ ఏవరికి ఉన్నాయి ఏవరికి లేవు అన్న విచారణ చేశామన్నారు. కృష్ణానదిలో తిరిగేందుకు లైసెన్స్ పొందాలని సూచించారు. తదుపరి విచారణ నివేదికలు జిల్లా కలెక్టర్‌కు పంపుతామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఉమారాణి, ఎస్ఐ ఎం కేశవ, ఇరిగేషన్ డిఈ చంద్రమౌళి, టూరిజం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారాబందీ పద్ధతిన నీటిని విడుదల చేస్తాం

**నంద్యాల, డిశంబరు 23,ప్రభాతవార్తప్రతినిది** వెలుగోడు జలాశంలో 12,000 టియంసిల నీరు మాత్రమే నిల్వ వున్నందున పంటలకు సోమవారమయు నుండి వదిలే నీటిని పొదుపుగా వాడుకోవాలని జలవనరుల శాఖ సూపరిండెంట్ ఇంజనీరు సుబ్బయుడు సోమవారము తెలిపారు. తెలుగ గంగ కాలువ పరదిలో 124459 ఎకరాల అయకట్టుకు గానపు రబీలో 84000 ఎకరాలుఅయకట్టు అరుతడి పంటలకు మాత్రమే 2025 మార్చి నెలలాఖరు వరకు వారబందీ పద్దతిలో అనగా 12రోజులు కాలువకు నీరు వదిలి 8 రోజులు నీరు నిలుపుదల చేయు పద్ధతిన విడుదల చేసేందుకు నిర్ణయించామన్నారు.ఈ అవకాశాన్ని రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలకు నీటిని వినయోగించుకోవాలని అయన తెలిపారు.

# సేనాని కోసం జనసేన.. ఎదురు చూపులు.!

: ఇంచార్జీ లేక.. సమన్వయకర్త తో మందకొడిగా కార్యకలాపాలు

: రాష్ట్ర వ్యాప్తంగా బలపడుతున్న జనసేన

: నాయకత్వ లోపంతో శ్రీశైలం నియోజకవర్గంలో వెనకడుగు

: మొదటి నుంచి కష్టపడ్డ వారికి మొండి చెయ్యి..

: వార్త దినపత్రిక కథనానికి స్పంచిన జిల్లా జనసేన నాయకత్వం

**ఆత్మకూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తున్న... శ్రీశైలం నియోజకవర్గంలో మాత్రం జన సైనికులకు సేనాని లేక దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. నాయకత్వంలో లోపంతో శ్రీశైలం నియోజకవర్గంలో నమ్ముకున్న జన సైనికులకు మొండి చెయ్యి ఉండడంతో సంవత్సరాల తరబడి పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని నమ్ముకొని శ్రీశైలం నియోజవర్గంలో కీలకంగా రాజకీయాలు కొనసాగించారు. మొదటినుంచి కష్టపడ్డ వారికి మొండి చేయి చూపిస్తూ భజనపరులకు పల్లకి సేవలు అందించారు. అయితే మా పార్టీ అధినేత అధికారంలోకి వస్తే మా తలరాతలు మారుతాయని ఆశపడ్డ జన సైనికులకు దిక్కు దివానం లేకుండా పోయిందని చెప్పవచ్చు. వార్తా కథనానికి స్పందించిన జనసేన జిల్లా నాయకత్వంసోమవారం వార్త తెలుగు దినపత్రికలో డీలపడ్డ జన సైనికుల యువనాయకత్వం అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. నియోజకవర్గంలో జన సైనికులకు నిరుత్సాహం, నామినేటెడ్ పదవుల్లో ఆశించిన పదవులు లేకపోవడం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న నాయకత్వ లోపం నియోజవర్గ స్థాయిలో కనుమరుగవుతున్న జనసేన జెండా అంటూ రాజకీయంలో చక్రం తిప్పలేని జన సైనికుల నాయకత్వ లోపాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఉమ్మడి కర్నూలు జిల్లాలో జనసేన పార్టీ జిల్లా నాయకత్వం నుంచి శ్రీశైలం నియోజవర్గంలో జనసేన పార్టీ క్రింది స్థాయి నాయకులకు ఫోను ద్వారా నేడు కర్నూలు జిల్లా పార్టీకి రావాలని పిలుపునిచ్చినట్లు కోసం మెరుపు.